# విద్యుత్ సరఫరాలో అంతరాయం

**బోథ్, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి):** బోథ్ పొచ్చెర సోనాల సబ్ స్టేషన్ ల పరిధిలో ఉన్న గ్రామాలలో శనివారం ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 2 గంటలు వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండనున్నట్లు శుక్రవారం మండల విద్యుత్ శాఖ అధికారి మెరుగు శ్రావణ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సబ్ స్టేషన్ల పరిధిలో ఉన్న గ్రామాల ప్రజలు అంతరాయాన్ని అర్థం చేసుకొని తమకు సహకరించాలని కోరారు.




ప్రజాజ్యోతి

ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శనివారం 20 -12-2025 | పేజీలు: 16




# నిర్మల్ జిల్లాలో బీజేపీ విజయకేతనం

- సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్‌లకు ఆత్మీయ సన్మాన సభ
- ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర నాయకులు
- అత్యధిక సర్పంచ్ స్థానాలు బహుమానంగా ఇచ్చిన జిల్లా ప్రజలకు ధన్యవాదాలు
- ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తే కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకత ఏర్పడుతుంది
- బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



7లో



# జిల్లాలో మూడు విడతల పంచాయితీ ఎన్నికలు ముగింపు

**ప్రజల సహకారం పోలీసుల కర్తవ్యనిష్ఠే విజయానికి కారణం జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల**



నిర్మల్ జిల్లాలో నిర్వహించిన గ్రామపంచాయితీ ఎన్నికలు మూడు విడతలుగా పూర్తిగా శాంతియుత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తెలిపారు. ప్రజల సహకారం, వివిధ శాఖల అధికారుల సమన్వయం, పోలీసు విభాగం కర్తవ్యనిష్ఠతో చేసిన సేవలే ఈ ఎన్నికల విజయానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు.ఎన్నికల భద్రత దృష్ట్యా జిల్లా పోలీసు యంత్రాంగం మొత్తం సుమారు 900 మందికి పైగా పోలీసు అధికారులు, సిబ్బంది విడతలవారీగా విధులు నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన రోజునుంచే జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణకు కఠిన చర్యలు చేపట్టినట్లు వివరించారు.జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన 12 చెక్‌పోస్టుల వద్ద వాహనాలపై క్షుణ్ణమైన తనిఖీలు నిర్వహించడంతో పాటు గ్రామాల్లో, ప్రత్యేక నిఘా కొనసాగించామని తెలిపారు. ఈ తనిఖీల్లో రూ.14,67,700 నగదు, రూ. 7 లక్షల విలువైన మద్యం స్వాధీనం చేసుకుని, వివిధ చట్టవిరుద్ధ చర్యలకు సంబంధించి పలు కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.

5లో

నిర్మల్, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి)

# అప్రమత్తత ద్వారా విపత్తుల సమయంలో ప్రాణనష్ట నివారణ



7లో

- విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ విజయవంతంగా నిర్వహించాలి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు

## సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు పిఎల్ఆర్ బోనస్ చెల్లింపులో వివక్షత ఉండరాదు



**మంచిర్యాల, 19,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** సుదీర్ఘకాలం సింగరేణి లో సేవలు అందించి వివిధ కారణాలతో పదవి విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగులకు 2024-25 కు సంబంధించిన పిఎల్ఆర్ అనగా దీపావళి బోనస్ ను కంపెనీ కేటాయించిన క్వార్టర్ ఖాళీ చేస్తేనే ఇస్తామని సింగరేణి యాజమాన్యం సర్కులర్ ను జారీ చేయడం సమంజసం కాదని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు రాళ్లబండి రాజన్న లు శుక్రవారం సంయుక్తంగా తెలిపారు. క్వార్టర్ ఖాళీ చేయని రిటైర్డ్ ఉద్యోగులకు పీనల్ రెంట్ వసూలు చేసిన తరువాతనే గ్రాట్యుటీ చెల్లించే ఆనవాయితీ సింగరేణి సంస్థలో కొనసాగుతుంది 2024-25 వార్షిక సంవత్సరానికి సంబంధించిన దీపావళి ( పిఎల్ ఆర్ ) బోనస్ ను ఈనెల 24న ఇవ్వడానికి సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు తాజాగా జారీ చేసిందని , అయితే అందులో 1.4.2025 నుంచి 17.10.2025 మధ్యకాలంలో పదవి విరమణ చేసిన ఉద్యోగులకు కంపెనీ కేటాయించిన క్వార్టర్ ఖాళీ చేస్తేనే పిఎల్ఆర్ (దీపావళి ) బోనస్ వారి బ్యాంకు ఖాతాలో జమ అవుతుందని ఉత్తర్వుల్లో సింగరేణి యాజమాన్యం పేర్కొనడం, విశ్రాంత ఉద్యోగుల పట్ల ఎన్నడు లేని విధంగా ఇలాంటి నిర్ణయం తీసుకోవడం సమంజసం కాదని అన్నారు .కాబట్టి ఈ పి ఎల్ఆర్ బోనస్ ను చెల్లించే విషయంలో రిటైర్డ్ ఉద్యోగి క్వాటర్ ఖాళీ చేస్తేనే బోనస్ ఇస్తామని చెప్పడం విశ్రాంత ఉద్యోగులను అవమానపరచడమైనదిగా భావిస్తున్నామని, బోనస్ అనేది ఉద్యోగి పని ఆధారిత, హాజరు ఆధారిత పై చెల్లింపు జరుగుతుందన్నారు . ఇలాంటి లేనిపోని నిబంధనలను పెట్టి విశ్రాంత కార్మికుల మనోభావాలతోని ఆడుకోవద్దని వారికి రావలసిన పిఎల్ఆర్ బోనస్ ను ఈనెల 24న అందరితో పాటు విశ్రాంత ఉద్యోగుల ఖాతాలో జమ చేయాలని కోరుతున్నామని,భవిష్యత్తులో ఈలాంటి ఆందోళన పూర్వక నిర్ణయాలు తీసుకోరాదని కోరుతున్నామని తెలిపారు .

# ఢిల్లీ ఇండియన్ హాబిటాట్ సెంటర్‌లో ఎఫ్‌సీసీఐ అంతర్జాతీయ కాన్ఫరెన్స్

- ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ
- నెదర్లాండ్స్ ఎన్ఆర్ఐలకు తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని పిలుపు

**మంచిర్యాల, 19,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** ఢిల్లీ లోని ఇండియన్ హాబిటాట్ సెంటర్‌లో నెదర్లాండ్స్‌లో స్థాపితమైన ఫౌండేషన్ ఫర్ క్రిటికల్ ఛాయిసెస్ ఫర్ ఇండియా (ఎఫ్సిసిఐ ) ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు (డిసెంబర్ 19, 20 లలో ) నిర్వహిస్తున్న అంతర్జాతీయ కాన్ఫరెన్స్ శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కాన్ఫరెన్స్‌లో నెదర్లాండ్స్‌కు చెందిన పెద్ద సంఖ్యలో భారత దయస్పోరా పాల్గొనగా, "ఇండియా దయస్పోరా: డెడికేటెడ్ టు ది ప్రోగ్రెస్ ఆఫ్ ఇండియా" అనే అంశంపై జరిగిన సెషన్‌లో ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడారు .ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, భవిష్యత్ పెట్టుబడుల రంగంలో భారత్‌దేనని స్పష్టం చేశారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం పారిశ్రామిక, వాణిజ్య, నూతన సాంకేతిక రంగాల్లో పెట్టుబడులకు గమ్యస్థానంగా మారిందన్నారు. వికసిత్ భారత్‌ం-2047 రోడ్‌మ్యాప్ ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా నిలుస్తోందని, ఈ దిశగా తెలంగాణ రైజింగ్ సమ్మిట్ ఇన్వెస్టర్లను ఆకర్షించడంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. నెదర్లాండ్స్- భారత్ మధ్య బంధాలు విడదీయలేనివని పేర్కొన్న ఎంపీ, ఆ ప్రాంతంలో పారిశ్రామిక విప్లవాన్ని సృష్టిస్తున్న ఎఫ్‌సీసీఐ సభ్యుల కృషి అభినందనీయమని కొనియాడారు. ఎఫ్‌సీసీఐ ద్వారా దేశ అభివృద్ధికి, దేశ రుణాన్ని తగ్గించే దిశగా చేపడుతున్న కార్యక్రమాలు గర్వకారణమన్నారు. దేశంలో కాలుష్యం, పర్యావరణ సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో పర్యావరణహిత ఉత్పత్తులకే ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. విశాఖ సంస్థ పర్యావరణ హితమైన బిల్డింగ్ మెటీరియల్, రూఫ్ సొల్యూషన్స్, సోలార్ రంగంలో అద్భుతాలు సృష్టిస్తోందని, సోలార్ టైల్స్ కు యూఎస్ పేటెంట్ లభించటం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణను ఎఫ్‌సీసీఐ అధ్యక్షులు అడ్వకేట్ జస్బీర్ సింగ్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రమోద్ అగర్వాల్ మెమెంటోతో సత్కరించారు. ఎఫ్‌సీసీఐ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రమోద్ అగర్వాల్ మాట్లాడుతూ, ఎఫ్‌సీసీఐ ఏర్పాటు చేసి 45 సంవత్సరాలు పూర్తవుతుండగా, ఈ ఏడాదితో భారత్ %-% నెదర్లాండ్స్ స్నేహానికి 75 ఏళ్లు పూర్తవుతున్నాయని తెలిపారు. భారత సంతతి వారిగా దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే లక్ష్యంతోనే ఈ కాన్ఫరెన్స్ నిర్వహించామని అన్నారు. పెట్టుబడుల పరంగా భారత్, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం ప్రధాన గమ్యస్థానంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్యానెల్ డిస్కషన్‌లో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ పెట్టుబడి విధానాలను వివరించారు. అలాగే పర్యావరణహితంగా విశాఖ సంస్థ తీసుకువచ్చిన ఉత్పత్తులు అద్భుతమని ప్రశంసించారు. కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న సముద్రాల సాయి కిరణ్ మాట్లాడుతూ, తెలంగాణ బిడ్డగా ఎఫ్‌సీసీఐలో భాగస్వామ్యం కావడం గర్వంగా ఉందని, నెదర్లాండ్స్‌లో పారిశ్రామికవేత్తగా కొనసాగు తున్నప్పటికీ తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు ఉత్తమ గమ్యస్థానంగా ఎదుగుతోందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా భారత్ నెదర్లాండ్స్ మధ్య ఆర్థిక, పారిశ్రామిక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.






## 3వ జోష్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా (టీజీఎంఆర్ఐఎస్) స్థాయి క్రీడా పోటీలు

-క్రీడలు మానసికొల్లాసాన్ని కలిగిస్తాయి... ఉజ్వల్ కుమార్, ఎంపీడీఓ

**కాగజ్ నగర్ రూరల్: (ప్రజా జ్యోతి) డిసెంబర్19:** తెలంగాణ మైనార్టీ విద్యా సంస్థల్లో నిర్వహించే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయికి సంబంధించి 3వ జోష్ క్రీడా పోటీలు బలగల చింతగూడలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల కాగజ్ నగర్ బాలుర-1లో శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ యొక్క కార్యక్రమాన్ని ఎంపీడీఓ ఉజ్వల్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకరావాలన్నారు. క్రీడల వల్ల మానసికొల్లాసం కలుగు తుందన్నారు. క్రీడా స్ఫూర్తిని పెంచుకోవాలన్నారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచేట్లు చూడాలన్నారు. క్రీడల వల్ల భవిష్యత్తులో చక్కటి ఉద్యోగాలు వచ్చే అవకాశాలున్నాయన్నారు. జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి అబ్దుల్ నదీం ఖాదీన్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో శుక్రవారం కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ జరిగాం యి. ఈ పోటీలకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని వివిధ మైనార్టీ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్కృతిక కార్య క్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ గురుకులాలకు సంబంధించిన కోమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రాంతీయ సమన్వయ కర్త దాసరి రాజేందర్, విజిలెన్స్ అధికారి తహెరుద్దీన్, ప్రిన్సిపాల్ రోమిప్రతిభ, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాగజ్ నగర్ సాంస్కృతిక ఉత్సవానికి గద్దర్ వెన్నెల కు ఆహ్వానం

**కాగజ్ నగర్ రూరల్: (ప్రజా జ్యోతి) డిసెంబర్ 19:** సిర్పూర్ కాగజ్ నగర్‌లో జనవరి 1వ తేదీన నిర్వహించనున్న కల్చరల్ ఫెస్టివల్, మెగా డాన్స్ షో మరియు ఆనంద్ మేళా కార్యక్రమానికి హాజరుకావాలని తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ డాక్టర్ గద్దర్ వెన్నెలను నిర్వాహకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని సాంస్కృతిక సారథి కార్యాలయంలో గద్దర్ వెన్నెలకు ప్రత్యేకంగా ఆహ్వాన పత్రికను అందజేశారు. అలాగే ఆమె చేతుల మీదుగా కార్యక్రమానికి సంబంధించిన కర పత్రాలను ఆవిష్కరించారు. కొమురం భీం జిల్లా సిర్పూర్ కాగజ్ నగర్‌లో జరగబోయే ఈ సాంస్కృతిక వేడుకలకు గద్దర్ వెన్నెల ముఖ్య అతిథిగా హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నృత్య కళాకారుడు డోంగ్రి సంతోష్, కొరియోగ్రాఫర్ కొమురం పవన్ మహరుషి పాల్గొన్నారు. కాగజ్ నగర్‌లో జరగనున్న ఈ సాంస్కృతిక వేడుకలు ప్రజలకు వినోదంతో పాటు సంస్కృతిక విలువలను చేరువ చేయనున్నాయని వారు తెలిపారు.



# ఆనవాయితీగా వస్తున్న సింగరేణి డే- ఉత్సవాలను విస్మరిస్తున్న యాజమాన్యం

- తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి




**మంచిర్యాల, 19,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** ఆనవాయితీగా వస్తున్న సింగరేణి డే- ఉత్సవాలను యాజమాన్యం విస్మరిస్తున్నదని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి విమర్శించారు .సంఘం సమావేశం లో శుక్రవారం మాట్లాడుతూ, కొన్ని దశాబ్దాలుగా అనవాయతిగా వస్తున్న డిసెంబర్ 23 న సింగరేణి డే సెలబ్రేషన్స్ ఘనంగా జరుపుతున్న యాజమాన్యం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పటి ప్రభుత్వము, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సూచన మేరకు మరింత రెట్టింపు ఉత్సాహంతో తెలంగాణ సాంప్రదాయని ప్రతిబింబించే విధంగా ఘనంగా జరిపేదని అన్నారు . ఈ ఉత్సవాలను ఉదయం సింగరేణి రన్ తో మొదలుకొని అన్ని గనులు డిపార్మెంట్ నందు, సాయంత్రం ఏరియా వారిగా స్టేడియల నందు జరుపుకొనుట కొరకు యాజమాన్యం ఏరియాల వారీగా పెద్ద రెండు లక్షల 50 వేల రూపాయల నుంచి 3 లక్షల వరకు ఖర్చు పెట్టి తెలంగాణకు కొంగు బంగారం అయిన సింగరేణి సంస్థ ఆవశ్యకతను తెలియజేస్తూ ఘనంగా ఉత్సవాలను ఏర్పాటు చేసేదని తెలిపారు .కానీ ఈ సంవత్సరం సింగరేణి సంస్థ కొత్తగా కొన్ని నిబంధనలు పెట్టి వాటికి అయ్యే ఖర్చును 50 వేల నుంచి 80 వేల రూపాయల వరకు మాత్రమే పరిమితం చేసి ఉత్సాహాలను కార్యాలయాల వరకే పరిమితం చేసిందని, ఈ ప్రక్రియను తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు . సింగరేణి ఉద్యోగులు ఎంతో కష్టపడి తమ రక్తాన్ని చెమటగా మార్చి సంస్థకు కొన్ని వేల కోట్ల రూపాయలను లాభాల రూపంలో తీసుకువస్తే సింగరేణి యాజమాన్యం ప్రస్తుత ప్రభుత్వ పెద్దలను ప్రసన్నం చేసుకోవడానికి వారి అడుగులకు మడుగులు ఒత్తుతూ సింగరేణి సంబంధం లేనటువంటి ప్రభుత్వ కార్యక్రమాలకు కోట్లాది రూపాయలను దారా దత్తం చేస్తూ దశాబ్దా కాలం నుంచి సాంప్రదాయకంగా వస్తున్నాయన్నారు. సింగరేణి ఉత్సవాలకు బడ్జెట్ కేటాయించకుండా సింగరేణి కార్మికుల మనోభావాలను దెబ్బతీస్తూ సంస్థ ప్రతిష్టను, తెలంగాణ రాష్ట్రమును అవమాన పరుస్తూ సింగరేణిలో మళ్లీ బ్రిటిష్ కాలం నాటి ఆంధ్ర పెత్తందారుల పద్ధతులను యాజమాన్యం అవలంబిస్తూ పారిశ్రామిక అశాంతికి గురి చేస్తున్నదని ఆరోపించారు . ఈ విషయంలో గుర్తింపు ప్రాతినిధ్య కార్మిక సంఘాల నాయకుల వైఖరి ఏంటో కూడా స్పష్టంగా తెలియజేయాలని , సంస్థలు ఏదైనా సర్కులర్ రిలీజ్ అయితే ఈ సర్కారు సంఘాలు మా విజయమే అనే గొప్పగా చెప్పుకునే వాళ్లు సింగరేణి ఎన్నికల మేనిఫెస్టోలో సింగరేణి డేకు వేతనంతో కూడిన సెలవు ఇప్పిస్తామని చెప్పిన ఈ సర్కారు సంఘాలు ఇది ఎవరి విజయము అనేది సింగరేణి కార్మిక వర్గం , తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సూటిగా ప్రశ్నిస్తుందన్నారు .కావున వెంటనే యాజమాన్యం ఈ బడ్జెట్ తగ్గింపు సర్కులర్ ను ఉపసంహరించుకొని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆనవాయితీగా తెలంగాణ సాంప్రదాయాన్ని గౌరవిస్తూ ఘనంగా ఉత్సవాలు జరుపుకోవడానికి పూర్తిస్థాయిలో బడ్జెట్ కేటాయించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిమాండ్ చేస్తుందన్నారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి తో పాటు సంయుక్త కార్యదర్శి పానుగంటి సత్తయ్య, బ్రాంచ్ ఉపాధ్యక్షులు బండి రమేష్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొగాకు రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్ రెడ్డి, గడ్డం వెంకట్ రెడ్డి, ఎండి లాల, బ్రాంచ్ కార్యదర్శులు గడ్డం మైపాల్ రెడ్డి, సాదుల భాస్కర్, వెంగళ కుమారస్వామి లు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు లబ్ధిదారులు అందరూ ఈ-కేవైసీని పూర్తి చేయడం తప్పనిసరి

మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్( రెవెన్యూ ) పి చంద్రయ్య



**మంచిర్యాల, 19,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** జాతీయ ఆహార భద్రత చట్టం (ఎన్ ఎఫ్ ఎస్ ఏ ) కింద లబ్ధిదారులు ఈ -కేవైసీ ప్రక్రియ చేయాల్సి ఉందని రేషన్ కార్డు లబ్ధిదారులు అందరూ ఈ- కేవైసీ ని పూర్తి చేయడం తప్పనిసరని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్( రెవెన్యూ ) పి చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పారదర్శకతను నిర్ధారించడానికి, నకిలీనిరోధించడానికి, సజావుగా సబ్సిడీ కేటాయింపుకు సులభతరం చేయడానికి ఈ- కేవైసీ అవసరమని అన్నారు. మంచిర్యాల జిల్లాలోని లబ్ధిదారులు ఇంకా వారి ఈ- కేవైసీ ని పూర్తి చేయలేదని గమనించబడిందని, అందువల్ల లబ్ధిదారులను గుర్తించి జిల్లాలో నూరు శాతం ఈ- కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. కావున రేషన్ కార్డు దారులు అందరూ తమ రేషన్ కార్డు ఉన్న రేషన్ షాపుకు కార్డులో ఉన్న కుటుంబ సభ్యులు అందరూ కూడా స్వయంగా వెళ్లి తమ వేలిముద్రలను రేషన్ షాపు ఈ -పిఓఎస్ మిషన్ ద్వారా ఇవ్వవలసి ఉంటుందని తెలిపారు. ఈ -కేవైసీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్( రెవెన్యూ ) పి చంద్రయ్య వివరించారు.

# మంచిర్యాల ఎసిసి పరిధిలో నేడు విద్యుత్ అంతరాయం

విద్యుత్ శాఖ మంచిర్యాల టూ టౌన్ ఏఈ లక్ష్మణ్

**మంచిర్యాల, 19,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** మంచిర్యాలలోని ఎసిసి 33 /11 కె.వి సబ్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో నేడు ( శనివారం) ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ మంచిర్యాల టూ టౌన్ ఏ.ఈ. లక్ష్మణ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా అండాలమ్మ కాలనీ, జన్మభూమి నగర్, ఇందిరానగర్ ,జాఫర్ నగర్, మార్కెట్ ఏరియా, హైటెక్ సిటీ, ఇస్లాంపుర, ఎం సి సి తదితర ఇతర ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# మరోసారి మానవత్వాన్ని చాటుకున్న ఏరవప నస్పూర్ కాలనీ ఆటో యూనియన్

**నస్పూర్,డిసెంబర్19 ప్రజాజ్యోతి:** ఇటీవల ఏసిసి కీ చెందిన మన తోటి డ్రైవర్ రవి గారి ఆటో రిక్షా ఇటీవల కొందరు దుండగులు ఎత్తుకెళ్లారు. ఆ నిరుపేద కుటుంబాన్ని నడిపిస్తున్న ఆ ఆటో లేకపోవడంతో ఆ కుటుంబం మొత్తం కన్నీరుమున్నీరైయ్యారు .విషయం తెలుసుకున్న మన యూనియన్ సభ్యులు ఫ్లడ్ కాలనీ లో ఉన్న ఒక లారీ యాడ్ లో గుర్తుతెలియని వ్యక్తులు అక్కడ ఆటో నీ పెట్టి వెళ్లిపోవడంతో ఆ కాలానికి చెందిన యువకులు మన యూనియన్ సభ్యులు అయినటువంటి అగ్గు సంపత్ సాగర్ గారికి సమాచారం ఇవ్వడంతో వారు పోలీస్ వారికి తెలిపి ఆటో దగ్గరికి వెళ్లి అది మిస్ అయిన ఆటో అని గుర్తించి అట్టి ఓనర్ కీ సమాచారం ఇవ్వడంతో వారి ఆనందానికి అవదులు లేకుండా పోయాయి. నా కుటుంబం కీ ఆధారంగా ఉన్న ఆటో నీ గుర్తించిన నస్పూర్ ఏరవప యూనియన్ సభ్యులకు మరియు పోలీస్ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు అని తెలియజేసారు.మొన్నటికీమొన్న ఒక పురోహితుని సెల్ ఫోన్. అంతకు ముందు ఒక మహిళ ఫోన్ ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి. మన నస్పూర్ ఆటో యూనియన్ సభ్యుల నిజాయితీ చూసి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ షిర్కే కాలనీ ఆటో యూనియన్ అధ్యక్షులు మాలేం జగదీష్.కోశాధికారి ఆకుల సూరి యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...



# రౌట సంకెపల్లి నూతన సర్పంచ్ ఆత్రం కొండుకు ఘన సన్మానం

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 19 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ మండలం రౌట సంకెపల్లి గ్రామ పంచాయతీకి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఆత్రం కొండు మరియు వార్డు సభ్యులకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు నూతన సర్పంచ్ ఆత్రం కొండును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మసదే చరణ్, మాజీ ఎంపీపీ బొమ్మెన బాలేష్ గౌడ్ , అలాగే కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని నూతన ప్రజాప్రతినిధులకు వారు సూచించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మరియు వార్డు సభ్యులు తమపై ప్రజలు ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు.





## 100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తె లంగాణ కాంటెస్ట్ లో ప్రతి ఒక్క రు పాల్గొని గెలవండి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో,డిసెంబర్ 19, (ప్రజా జ్యోతి):** పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ని ర్వహించనున్న 100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ కాంటె స్ట్ లో ప్రతి ఒక్కరూ పాల్గొని వి జేతలుగా నిలవాలని జిల్లా క లెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చా రు. 100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ కాంటెస్ట్ పోస్టర్ ను శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఈ కాంటెస్ట్ లో ప్రతి భావంతులు అధిక సంఖ్యలో పాల్గొని విజేతలుగా నిలవాల ని కోరారు. బాహ్య ప్రపంచాని కి తెలియని గమ్యస్థానాలను కనుగొనడము, ప్రకృతి వన్య ప్రాణి, ఆర్ట్, కల్చర్, హెరిటేజ్, వాటర్ బదాస్, రూరల్ ఏరి యాలోబస, ఆధ్యాత్మికత. సా హసం (అడ్వంచర్) వంటి అం శాలపై 3 ఫోటోలతో సమర్పిం చాలని అన్నారు. కనెక్టివిటీ, దూరము, రవాణా, గూగుల్ లొకేషన్, 100 పదాలతో ప్రదే శం, సందర్శించిన సమయం, బస, బడ్జెట్, సేఫ్టీ గురించి వివ రణ ను 60 సెకన్ల వీడియోలో పొంద పరచాలని అన్నారు. ఆసక్తిగల వారు వచ్చే జనవరి 5, 2026 (చివరి తేదీ)లోగా స మర్పించాలని, గెలుపొందిన వారి వివరాలు సంక్రాంతి పం డుగ రోజున తెలియజేయడం జరుగుతుందన్నారు. గెలుపొం దిన వారికి మొదటి బహుమ తి రూ.50,000/-, రెండవ బ హుమతి రూ.30,000/-, మూ డవ బహుమతి రూ. 20,00 0/%-%, 10 కన్సొలేషన్ బహుమ తులు అందజేయడం తో పా టు 2 రోజులు ఉచితంగా హరి త హొటల్స్ లో బస సదుపా యము కల్పించడం జరుగు తుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో అదనపు కలెక్టర్ శ్యా మలాదేవి, శిక్షణ కలెక్టర్ సలో ని చబ్రా, జిల్లా పర్యాటక శాఖ అధికారి రవికుమార్, డిఆర్డీఓ, డిఎంఎచ్వో, రవాణా, విద్యు త్, డివైఎస్ఓ, అగ్నిమాపక, ట్రాన్స్ పోర్ట్, ఇతర శాఖల అధి కారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.క్రింద తెలియజే యబడిన (చిరునామా) లింక్ లకు పంపించవలేనని సూచించారు.

## కొలువు కొట్టిన యువకునికి సన్మానం

**బోథ్, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి):** బోథ్ మండలంలోని ధన్నూరు బి గ్రామానికి చెందిన పసుల పురుషోత్తం ఇటీవల విడుదల అయిన గ్రూప్ 3 ఫలితాలలో సీనియర్ ఆడిట్ అధికారిగా కొలువు సాధించారు. ఈ సందర్భంగా గ్రూప్ త్రీ విజేతని పోటీ పరీక్షల నిపుణులు బద్దం పురుషోత్తం రెడ్డి, ఉపాధ్యాయుడు చంద్రకాంత్, డిప్యూటీ తహసిల్దార్ అశోక్ లు శుక్రవారం అభినందించి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ పురుషోత్తం ఒకవైపు పంచాయతీ సెక్రటరీగా ఉద్యోగం చేస్తూనే పోటీ పరీక్షలకు సన్నద్ధమై ఈ విజయాన్ని సాధించడం చాలా గొప్ప విషయమని చెప్పారు. అలాగే తాను తన సోదరిని ప్రోత్సహించడంతో నర్సింగ్ ఆఫీసర్ గా గత సంవత్సరం ఎంపిక లో ఆయన వంతుగా కృషి అభినందనీయమని మెచ్చుకున్నారు. ముఖ్యంగా కష్టపడితే సాధించలేనిది అంటూ ఏదీ లేదని తెలిపారు. ఈ క్రమంలోనే ఇటీవల గ్రామ సర్పంచిగా ఎన్నికైన రోహిణి వినయ్ రెడ్డి లని సన్మానించారు. అంతేకాకుండా స్వచ్ఛందంగా గ్రామ అభివృద్ధి లో భాగంగా లైబ్రరీ కోసం తమ వంతుగా పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు పుస్తకాలను అందజేయనున్నట్లు తెలిపారు.



## అప్రమత్తత ద్వారా విపత్తుల సమయంలో ప్రాణ నష్ట నివారణ

**నిర్మల్, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్తుల సమయంలో ప్రాణ నష్టాలను నివారించవచ్చునని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శు క్రవారం, ప్రకృతి విపత్తుల నిర్వహణకు సంబంధించి మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమ నిర్వహణ, వైపరీత్యాల నివారణ నిర్వహణ చర్యలపై సిఎస్ రామకృష్ణ రావు, జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ) అధికారులతో కలిసి, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఈ నెల 22 న విపత్తుల నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ లను ఆదేశించారు. ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్కర సమయాల్లో ప్రాణ నష్టాలు నిర్వహించడంతో పాటు, ఆస్తి నష్టాలు తగ్గించగలుతామని చెప్పారు. పరిస్థితులను అంచనా వేయగలిగితే నష్టాలను తగ్గించగలుగుతామని వివరించారు. వైపరీత్యాల సమయంలో సమాచార మార్పిడి అత్యంత కీలకమని అన్నారు. ఇందుకోసం అవసరమైన అన్ని సాధనాలు వినియోగించుకోవాలని స్పష్టం చేశారు. వైపరీత్యాల సమయంలో ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పని చేయాలని పేర్కొన్నారు. దాదాపు 35 శాఖలు సమన్వయంతో మెలగాలని తెలిపారు. వర్షపాతం, ప్రాజెక్టుల నీటిమట్టం, నీరు విడుదల, వంతెనలు, రోడ్ల స్థితి వంటి అంశాల రియల్ టైమ్ సమాచారం ప్రజలకు చేరవేయాలని చెప్పారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు అవసరమగు అన్ని సేవల టోల్ ఫ్రీ నంబర్ల సమాచారం ప్రజలందరికీ తెలిసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, వైద్య సేవలు అనేవి వైపరీత్యాల సమయంలో అత్యంత కీలకమని అన్నారు. రాష్ట్రంలోని ఎస్డిఆర్ఎఫ్ బృందాలకు ఎన్డిఆర్ఎఫ్ బృందాలు సహకారం అందిస్తాయని తెలిపారు. అవసరమైతే అత్యవసర సమయాల్లో హెలికాప్టర్ సేవలు వినియోగించుకోవచ్చు అని అన్నారు. పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జాతీయ



విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ అధికారులు విపత్తు నివారణ చర్యలపై పలు అంశాలను కూలంకషంగా చర్చించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాల్లో విపత్తుల నిర్వహణకు అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని అన్నారు. ఈ నెల 22 న విపత్తు నిర్వహణపై మాక్ ఎక్సర్సైజ్ విజయవంతంగా నిర్వహిస్తామని అన్నారు. ప్రజలకు విపత్తుల సమయంలో రక్షణ పొందేలా అవగాహన కార్యక్రమాలు కల్పించామని చెప్పారు. గత వర్షాకాలం జిల్లాలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు కురిసి, వరదలు సంభవించాయని తెలిపారు. ముందస్తు అప్రమత్తత, స్పష్టమైన ప్రణాళికలు, విపత్తుల అంచనా, ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాల సమన్వయ చర్యలు, అధికార యంత్రాంగం, ప్రజల సహకారం తో ఎటువంటి నష్టాలు లేకుండా వరదలను ఎదుర్కున్నామని వివరించారు. ముున్ముందు కూడా ఎటువంటి నష్టాలు కలుగకుండా సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఇటీవలి ప్రతి మండలానికి ఒకటి చొప్పున అత్యవసర సమయాల్లో ఉపయోగపడే వస్తువులతో కూడిన కిట్ ను అందించామని చెప్పారు. మరింత విస్తృతంగా ప్రజలకు విపత్తుల సమయంలో రక్షణపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## యూపీఎస్సీ ఫలితాల్లో అదిలా బాద్ జిల్లా వాసి ప్రతిభ

**తెలంగాణ నుండి ఎన్నికైన ఒకే ఒక్కడు సాయికిరణ్**

**పట్టుదల కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చు అని నిరూపిం చాడు..**

**ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 19 ( ప్రజా జ్యోతి ) :** ఆదిలాబాద్ జిల్లా తాంసి మం డలం పొన్నారి కి చెందిన నో ముల సాయికిరణ్ బుధవారం వెలుబడిన యూపీఎస్సీ ఫలి తాలలో సత్తా చాటాడు. ఇం డియన్ ఇంజనీరింగ్ సర్వీసెస్ ( ఐ.ఈ.ఎస్ ) విభాగంలో ఆ లిండియా 82 వ ర్యాంక్ సాధిం చాడు. జూన్ 8 న నిర్వహించి న ప్రిలిమ్స్ కు హాజరు కాగా, ఆగస్టు 10 న మెయిన్స్, నవం బర్ 7 న ఇంటర్వ్యూ కు హాజ రై ఉత్తమ ప్రతిభ కనబర్చాడు. చివరగా బుధవారం ఫలితాలు రావడంతో ఎంపికయ్యాడు. మధ్యతరగతి వ్యవసాయ కు టుంబానికి చెందిన నోముల అనసూయ - గంగన్న కుమారు డైన సాయికిరణ్ చిన్నప్పటి నుంచి చదువులో చురుగ్గా ఉం డేవాడు. సాయి కిరణ్ విద్యా భ్యాసం ఒకటో తరగతి నుండి ఆరవ తరగతి వరకు వివేకా నంద పాఠశాల తెలుగు మీడి యంలో చదివాడు. ఏడవ తర గతి నుండి అభ్యాస గురుకు లంలో 10వ తరగతి వరకు చ దవాడు. సాయికిరణ్ పదో త రగతి వరకు తెలుగు మీడి యం అదిలాబాద్ లోనే చద వడం విశేషం. ఇంటర్ హైదరా బాద్ లో ఎస్సార్ కాలేజ్ లో చదివాడు. బీటెక్ కరీంనగర్ లో జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కాలేజ్ లో చదివాడు. తర్వా త సివిల్స్ కోసం ప్రయత్నించా డు. మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన సాయికిరణ్ అమ్మ నాన్న, అక్క - బావ, మే నమామ ప్రోత్సాహంతో పట్టు దలతో కష్టపడి చదివాడు. మొదటి ప్రయత్నంలోనే సివి ల్స్ సాధన లక్ష్యంగా యుపి ఎ స్సి పరీక్షలకు సిద్ధమయ్యాడు. ప్రిలిమ్స్ లో విఫలమైనా నిరాశ చెందకుండా మళ్లీ ప్రయత్నించి రెండవసారి సత్తా చాటి తాను అనుకున్న లక్ష్యాన్ని చేరాడు. ఈ సంద ర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ యువత కష్టప డి పట్టుదలతో చదివితే ఎంత టి లక్ష్యాన్ని అయినా చేదించ వచ్చు అని చెప్పాడు. ఇంతటి దేశ స్థాయిలో వెలుబడిన ఫలితాల్లో మన ఆదిలాబాద్ జిల్లా నుండి నోముల సాయికి రణ్ ఎంపిక కావడం పట్ల కు టుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు జిల్లా వాసులు అం దరూ హర్షం వ్యక్తం చేశారు.



# మొట్లగూడ గ్రామ 5వ వార్డ్ అభివృద్దే ముఖ్య లక్ష్యంగా పనిచేస్తా

- ఓట్లు వేసి వార్డ్ మెంబర్ గా ఎన్నుకున్న ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు
- 5వ వార్డ్ నుండి గెలిచిన వార్డ్ మెంబర్ ఎస్.కె అఫ్సానా బబ్లు

**డిసెంబర్ 19, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని దహేగావ్ మండల కేంద్రంలోని మొట్లగూడ గ్రామపంచాయతీ పరిధిలోని 5వ వార్డు సభ్యుని స్థానానికి పోటీ చేసిన ఎస్.కె, ఆఫ్సన బబ్లు అత్యధిక మెజార్టీతో గెలుపొంది ఘన విజయం సాధించి 5వ నెంబర్ స్థానాన్ని కైవాసం చేసుకున్నారు.అనంత రం వారు గెలిపించిన 5వార్డు ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అత్యధిక ఓట్లతో గెలిపించి 5వ వార్డుకు సేవలు చేయడానికి అవకాశం కల్పించారని అన్నారు 5వ వార్డ్ సభ్యురాలు షేక్ అఫ్సానా బబ్లు మాట్లాడుతూ..నన్ను నమ్మి నాపై విశ్వాసంతో గెలిపించిన మొట్ల గూడ గ్రామ 5వ వార్డ్ ప్రజలతో పాటు గ్రామ ప్రజలకు నిరంతరం సేవలు చేస్తున్నానని అన్నారు. పేద ప్రజలకు అండగా, సామాన్య మానవునికి తోడుగా, మధ్య తరగతి వారికి ధైర్యంగా, ఉంటానని అన్నారు.వార్డు సమస్యలతో పాటు మండల సమస్యలను కూడా అనునిత్యం



అందు బాటులో ఉండి ప్రభు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తున్నానని అన్నారు. .5వ వార్డులో విద్యుత్ స్తంభాలకు స్ట్రీట్ లైట్లు, డ్రైనేజీల సమస్యను పరిష్కరిస్తానని అన్నారు.పిసి రోడ్ వేస్తానని అన్నారు.దాంతో పాటు ప్రభుత్వ పథకాలు, పింఛన్లు లాంటి అన్ని సమస్యల పై దృష్టి సారించి పరిష్కరిస్తానని అన్నారు.5వ వార్డ్ రూపు రేఖలు మార్చి అభివృద్ధి చేయడానికి నిరంతరం ప్రజల సలహాలు సూచనలు తీసుకొని 5వార్డుకు అన్ని విధాల అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడానికి ముందు ఉంటా నని అన్నారు.శక్తి వంచనగా పని చేసి అభివృద్దే ముఖ్యలక్ష్యంగా పారదర్శకతతో, జవాబుదారీ తనంతో నిస్వార్థంగా గ్రామ అభివృద్దే లక్ష్యంగా ప్రజలకు అండగా ఉండి సేవలు చేసి ఓట్లు వేసి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానని మొట్లగూడ ఐదవ వార్డ్ మెంబర్ షేక్ ఆఫ్సానా బబ్లు తెలిపారు.

# ప్రజలచే ఎన్నికైన మొట్లగూడ గ్రామసర్పంచ్ కనక శకుంతలా, రమేష్ ను శాలువాతో ఘనంగా సన్మానించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**మొట్లగూడ గ్రామ రూపు రేఖలు మారుస్తా, గ్రామ అభివృద్దే ముఖ్యలక్ష్యం ఓట్లు వేసి గెలిపించిన ప్రజల కు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు**

**డిసెంబర్ 19, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని దహేగాం మండల కేంద్రంలోని మొట్లగూడ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మద్దతు దారుడి గా స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించి సర్పంచ్ స్థానాన్ని కైవాసం చేసుకున్నా కనక శకుంతలా రమేష్,ను బిఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక నాయకులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ స్వీట్లు తినిపించి శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు.ఓట్లు వేసి గెలిపించిన మోట్లగూడ గ్రామ ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞ తలు తెలిపారు.సర్పంచ్ కనక శకుంతలా రమేష్ మాట్లాడు తూ... మోట్లగూడ గ్రామ రూపురేఖలు మారుస్తామని అన్నారు.గ్రామ అభివృద్దే ముఖ్య లక్ష్యంగా సేవలు అందించి ఓట్లు వేసి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటామని అన్నారు.గ్రామ ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞ తలు తెలిపారు.మాపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించి సేవలు చెయ డానికి అవకాశం కల్పించారని అన్నారు. వారి విశ్వాసాన్ని వమ్ము చేయకుండా గ్రామ ప్రజలకు అండగా తోడుగా,ధైర్యంగా ఉండి అనునిత్యం అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని అన్నారు.గ్రామ గ్రామ ప్రజల అన్ని రకాల సమస్యలతో పాటు నిరు పేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, ఉచిత విద్యుత్ లాంటి అన్ని ప్రభుత్వ పథకాలు అందించేటట్లు కృషి చేస్తానని అన్నారు. అదే




విధంగా విద్యుత్ స్తంభాలకు స్ట్రీట్ లైట్లు వేస్తామని డ్రైనేజీల సమస్యలు లేకుండా చూస్తామని అన్నారు. అన్ని వార్డులో పిసి రోడ్లు వేస్తామని గ్రామంలో ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పి స్తామని అన్నారు.దాంతో పాటు పింఛన్లు, లాంటి అన్ని సమస్యల పై దృష్టి సారించి ప్రతి సమస్యను అధికా రుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరి స్తామని అన్నారు.అభివృద్ధి చేయడానికి ప్రజల సలహాలు సూచనలు తీసుకొని గ్రామ అభివృద్ధి చేయడానికి శక్తి వంచనగా పనిచేసి గ్రామ అభివృద్దే ముఖ్య గేయంగా పారదర్శకతతో, జవాబుదారీ తనంతో నిస్వార్థంగా గ్రామ అభివృద్దే లక్ష్యంగా బాధ్యతతో ప్రజలకు అండగా ఉండి సేవలు అందించి ఓటు వేసి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమం లో గ్రామస్తులు, వార్డ్ మెంబర్ షేక్ అఫ్సానా బబ్లా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మూడు విడతల పంచాయితీ ఎన్నికలు ముగింపు

(మొదటి పేజీ తరువాయి)



అదనంగా, గత ఎన్నికల్లో ఘర్షణలకు కారణమైన వ్యక్తులు, రౌడీషీటర్లు, అనుమానాస్పద వ్యక్తులపై ముందస్తు చర్యలుగా 151 కేసుల్లో 201 మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు.ఎన్నికల సమయంలో చలి, పగలు,రాత్రి అన్న తేడా లేకుండా కర్తవ్యదీక్షతో పనిచేసిన పోలీసు సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలు, వివిధ శాఖల అధికారులు, పోలీసు విభాగం సమన్వయంతో పనిచేయడంతోనే ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని తెలియ జేశారు.



# సర్పంచ్ ఎన్నికల్లో ఓటమి ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలంటూ ఓటర్లను డిమాండ్ చేసిన అభ్యర్థి

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 19 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ మండలంలోని చిలాటిగూడ గ్రామ పంచాయతీలో జరిగిన సర్పంచ్ ఎన్నికల అనంతరం ఓ విచిత్ర ఘటన చోటు చేసుకుంది. ఈ నెల 17న జరిగిన తుది విడత గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో ఓటమి చెందిన ఓ అభ్యర్థి, తాను ఓటర్లకు ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలంటూ ఇంటింటికీ వెళ్లి డిమాండ్ చేయడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. చిలాటిగూడ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుదారుడిగా పోటీ చేసిన ఏకొంకర్ మహేష్ తన ప్రత్యర్థి చేతిలో ఓటమి పాలయ్యాడు. అయితే ఓటమిని జీర్ణించుకోలేని మహేష్, తన మద్దతుదారులతో కలిసి శుక్రవారం గ్రామంలోని ఓటర్ల ఇళ్లకు వెళ్లి, “మీరు మాకు ఓటు వేయలేదు. కాబట్టి మీకు ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలి” అంటూ డిమాండ్ చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలను కొందరు గ్రామస్తులు తమ మొబైల్ ఫోన్లలో చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అవి వేగంగా వైరల్‌గా మారాయి. ఈ ఘటనపై స్థానికంగా తీవ్ర చర్చ జరుగుతుండగా, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి చర్యలు సరైనవేనా అనే అంశంపై పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు.

# మీ డబ్బు మీ హక్కు

**ఈనెల 20 న ప్రత్యేక శిబిరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు ఈనెల 20 వ తేదీన శనివారం కలెక్టరేట్లో మీ డబ్బు మీ హక్కు అనే అంశంపై ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాల మేరకు బ్యాంకుల్లో సంవత్సరాలుగా క్లెయిమ్ చేసుకోని డబ్బుకు సంబంధించి అవకాశం కల్పించేందుకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బ్యాంకులలో పొదుపు, షేర్లు, మ్యూచువల్ ఫండ్స్, డివిడెంట్స్, బీమాలు క్లెయిమ్ చేసుకునేందుకు ఈ శిబిరం అవకాశం కల్పిస్తుందని అన్నారు. ద్వారా 10 సంవత్సరాలకు పైబడి బ్యాంకుల్లో క్లెయిమ్ చేసుకుని నిల్వ వివరాలు ఆర్బీఐ ఉద్గం వెబ్ సైట్ లో పొందవచ్చునని పేర్కొన్నారు. నిజమైన హక్కుదారులకు బ్యాంకుల్లోనే డబ్బులు పొందేందుకు ఈ శిబిరం ఆకాశం కల్పిస్తుందని, ఈ అవకాశాన్ని అవసరమైన వారు వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.



# ప్రజాస్వామ్యమా నీ ఉనికి ఎక్కడ?

**బోథ్, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి):** ప్రస్తుత కాలంలో ప్రజాస్వామ్యం విలువల పతనం ఒకవైపు ప్రలోభాల ప్రభావంతో ధనస్వామ్యంగా పరిగెడుతూ ప్రజాస్వామ్యం నేడు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నది. ఒక్కసారి సమాజ తీరుతెన్నుల పోకడను మననం చేసుకుందాం. ప్రజలారా ముందుగా మీరు మారండి.. ఎంతమంది నిస్వార్థంగా నిజాయితీగా. ఏ ప్రలోభానికి లొంగకుండా.ఓటు వేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు అయితేనేమో నిబంధనలు పరీక్షలు. మరి ప్రజల మధ్య ఉండి ప్రజల కోసం పనిచేసే నాయకులకు ఎందుకు పరీక్షలు అర్హతలను నిర్ణయించ రాద.. చెప్పండి?పారదర్శకత లేని ప్రజాస్వామ్యం? ఇంకెన్నాళ్లు ఈ తప్పుడు విధానాలు ?మేధావులారా ఆలోచన చేయండి పజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్షాళన జరగాలి.. ఎన్నుకునే విధానంలో మార్పు రావాలి.

**మన గుండెలపై చేతు పెట్టుకుని చెప్పగలమా?**

అసలు ఈ తాయిలాలు ఎందుకు? ఎప్పుడైతే ఆశపడతారో.. అప్పుడే అభివృద్ధికి దూరమవుతారు. స్వల్పకాలిక స్వ ప్రయోజనాలకు కాకుండా.. దూరదృష్టితో దీర్ఘకాలిక ప్రయోజనాలని ఆశించినప్పుడు.. గ్రామాలు ప్రగతి ప్రథంలో ప్రయాణిస్తాయి.. ప్రజలకు మంచి జరుగుతుంది.. ప్రజాస్వామ్యం అనిపించుకుంటుంది.. నాయకుడు ఎక్కడ నుండి పుట్టుకు రాడు మన నుండి.. మంచి నాయకున్ని నాయకత్వాన్ని ఎందుకు తయారు చేసుకోలేకపోతున్నాం? ఈ ప్రశ్నకు బదులేది ? అంటే సమాధానం శూన్యం. మీరు మారాలి. మనీ,మద్యానికి మతి పోగొట్టాలి.సుక్కా ముక్కకు సొంటి లేని పైత్యం దింపాలి..మొదటగా ప్రజలే ఆదర్శాలను పాటించాలి.అప్పుడే ఆదర్శవంతమైన నాయకుడు మన నుండే. వస్తాడు..పాలకులను ప్రశ్నించే తత్వాన్ని. కోల్పోతున్న ప్రజలు.. ఇదా ప్రజాస్వామ్యం..?ఇదా ప్రజాస్వామ్య నీతి..? నాయకులు కాదు మొదటగా ప్రజలు గా మీరు మారాలి.. మార్పు మొదటగా మన నుండి రావాలి.. ప్రజాస్వామ్యం పది కాలాలపాటు వర్ధిల్లాలి అంటే.. ప్రజల ఆలోచన విధానంలో మార్పు రావాలి..వనంలో ఉండే వన్యప్రాణులు మనకన్నా వంద రెట్లు మిన్న.. ఒక క్రమశిక్షణను పాటిస్తాయి.. మనలో ఉందా మూగజీవాల క్రమశిక్షణ.. ఆలోచన విశ్లేషించే విజ్ఞానం ఉంది. అయినా ఏం లాభం.. అడవి మృగాల కంటే అద్వాన్నం.. మీరా మార్పును కోరుకునేది.. ఎవడెంతిస్తాడు ఏమిస్తాడు అని ఆశించే మీరా మార్పును కోరుకునేది.. తూ మీ బతుకులు చెడ..నిజంగానే మన ప్రజాస్వామ్యం ప్రమాదంలో.. ఇంకా దశాబ్దాలైన, శతాబ్దలైన అభివృద్ధి చెందుతున్న కోవలోనే.. ప్రజలారా మీ స్వార్థం.. అభివృద్ధికి ఆటంకం.. మారండి రా మారండి.. నీతి నిజాయితీ నికార్సుగా ఉండి..నిప్పులాంటి నాయకుడిని తయారు చేసుకోండి.. కాదు కాదు.. మన లోనుండి.. నాయకత్వం వహించేవాడిని ముందుకు నడిపించండి.. మారండి.. వచ్చే భవిష్యత్ తరాలకు బంగారు బాటకు.. ఆదర్శంగా నిలవండి.ప్రజా ప్రతినిధులకు సైతం.. పోటీ పరీక్షలను నిర్వహించాలి.. ఏ అధికారులను మనము పరీక్షల ద్వారా నియమించుకోవడం లేదా.. వారు ఎవరి కోసం మన కోసమే.. మనం రాసుకున్నదే కదా.. నాయకులకు ఎందుకు పరీక్షలు పెట్టకూడదు..? వారికంటూ ఒక ఉద్యోగ భృతిని ఎందుకు కల్పించకూడదు..? రావాలి ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్షాళనజరగాలి. లేకుంటే ప్రజాస్వామ్యం మనగడకే.. కాదు కాదు .. ఆహారం లో అధిక ఉప్పు ల మానవాళికే ముప్పు..పరీక్షల ద్వారా ఎన్నికైన అధికారులనైతే ప్రశ్నిస్తాం.. మరి మనం ఎన్నుకున్న నాయకులను ఎందుకు ప్రశ్నించలేకపోతున్నాం. ఈ లోపం ఎక్కడుంది.. ఎవరిలో ఉంది.. జర కొంచెం చెప్పరాదా ప్రజలారా.. ఈ ప్రశ్నకు జవాబు. ప్రతినిధులకు పోటీ పరీక్షలలో ఖచ్చితమైన నియమాలను పాటించేలా నియమావళిని ఒక స్వతంత్ర ప్రతిపత్తి సంస్థ ఎలక్షన్ కమిషన్ రూపొందించాలి.. దానికి ప్రభుత్వాలు పూనుకోవాలి.. అవినీతికి పాల్పడితే అడ్డుకునే పకడ్బందీ విధానాలను ప్రభుత్వాలు ఇంకా కఠిన తరంగా రూపొందించాలి..చదువుకున్నవాడు.. సమాజం గురించి పూర్తిస్థాయిలో అవగాహన ఉండి.. నీతి నిజాయితీగా ఉన్న యువత రాజకీయాలలోకి రావాలంటే.. ప్రస్తుత పరిస్థితులను చూస్తే ఎగటు పుట్టిస్తున్నాయి.. మన దేశ యువత ఎందుకు రాజకీయాన్ని వృత్తిగా ఎంచుకోవడం లేదు. పూర్తిస్థాయి లోప భూయిష్టం అయిపోయిన వ్యవస్థగా మారిపోవడమేనా..రాజకీయం అంటేనే రొంపిగా మారిపోవడం.. అంతంత మాత్రమే చదువుకున్నోడెమో ఏలుతున్న కాలం ఉన్నత చదువులు చదివిన వాడేమో పాలించబడడం.ఇది మన ప్రజాస్వామ్య వ్యవస్థల తీరు.. భారతీయ ప్రజాస్వామ్య వ్యవస్థలో అవినీతి అంతం పాలనాపరంగా పూర్తిస్థాయిలో ఇంకా మెరుగుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందేమో..! ప్రభుత్వాలు ఇకనైనా ఆలోచన చేయాలి కొన్ని గ్రామాలను పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని.. నీతి నిజాయితీ నికార్సుగా ఉన్న గ్రామ యువతను ఎన్నికలలో పాల్గొనేలా నాయకత్వం వహించేలా ప్రలోభాలు తాయిలాలకు ఆశ చూపకుండా ప్రజలు ఎంపిక చేసే విధంగా అవగాహన చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. భవిష్యత్ నాయకులుగా తయారయ్యే విధంగా ప్రజలను మార్చాలి.. ప్రభుత్వాలు తలుచుకుంటే ఇది సాధ్యం కాదా..? సాధ్యం కానిది అంటూ ఏది.. ప్రతిదీ సాధ్యమేమో..!

**మారాలంటే లోకం తీరు మారాలి.**

ధనస్వామ్యం కాదు జనస్వామ్యం కావాలి..

విజ్ఞానం వికసించినప్పుడు.. ప్రజాస్వామ్య పరిమళాలు వెదజల్లబడతాయి... నిర్బంధముండదు అంతా స్వచ్ఛందమే? అవినీతికి తావు ఉండదు అంతా నిజాయితీ అదే రాజకీయ నీతి.. ప్రజాస్వామ్య ప్రగతి...

**వ్యాసకర్త రాజకీయ సామాజిక ఆర్థిక విశ్లేషకుడు జర్నలిస్ట్**

**షేక్ అలీ**





# నిర్మల్ జిల్లాలో బీజేపీ విజయకేతనం

**నిర్మల్, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల పట్ల రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావ్ , బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి , ఎమ్మెల్యే రామారావు పటేల్ హర్షం వ్యక్తంచేశారు. నేడు జిల్లా కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఆత్మీయ సన్మాన సభలో గెలుపొందిన అభ్యర్థులకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే లు పాయల్ శంకర్, పాల్వాయి హరీష్, ధన్ పాల్ సూర్యనారాయణ, జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్, రాష్ట్ర నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పట్ల విశ్వాసంతో అత్యధిక మెజారిటీ సర్పంచ్ స్థానాలు ఇచ్చిన జిల్లా ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. గత 2 సం.రాల కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని, తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఎన్నికల్లో గుర్తులు లేకుండా గెలిచిన వారందరూ తమ పార్టీ మద్దతు దారులే అని చెప్పుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అభివృద్ధిని పూర్తిగా విస్మరిస్తున్న రేవంత్ రెడ్డి వెంటనే ఎంపీటీసీ, జడ్పీటీసీ మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ ఎన్నికలు నిర్వహిస్తే కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేఖత ఎంత ఉందో స్పష్టమౌతుందని తెలిపారు. గత 11 సం.రాలుగా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం యావత్ దేశంలో, తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి చేయడంతోనే ప్రజలు భారతీయ జనతా పార్టీ నీ విశ్వసిస్తున్నారని తెలిపారు. జిల్లాలో ప్రజలు అత్యధిక సర్పంచ్ స్థానాలు గెలిపించి బహుమానంగా ఇచ్చారని తెలిపారు., వారందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో రాబోయే ప్రతి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఇదే తరహాలో ఫలితం ఉంటుందని తెలిపారు. తెలంగాణలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సైతం అత్యధిక స్థానాలు గెలుపొంది ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## 21న ఫుడ్ సేఫ్టీపై రిజిస్ట్రేషన్, లైసెన్స్ మేళా

అసిస్టెంట్ ఫుడ్ సేఫ్టీ కంట్రోలర్ టి నాయక్



ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 19, (ప్రజా జ్యోతి): ఈ నెల 21 ఆదివారం స్థానిక అంబేద్కర్ చౌక్, మార్వాడీ ధ ర్మశాలలో ఉదయం 11 గంట ల నుండి సాయంత్రం 6 గంట ల వరకు రిజిస్ట్రేషన్, లైసెన్స్ మేళాను నిర్వహించనున్నట్లు అసిస్టెంట్ ఫుడ్ సేఫ్టీ కంట్రోలర్ టి.నాయక్ ఒక ప్రకటనలో తె లిపారు. ప్రతి ఆహార వ్యాపార నిర్వహకుడు లైసెన్స్ లేకపోతే సదరు పత్రా లు సమర్పించి లై సెన్స్, రిజిస్ట్రేషన్ చేసుకోవా ల ని ఆమె కోరారు. లైసెన్స్, రిజి స్ట్రేషన్ లేని వారికి రూ.5లక్షల జరిమానాతో పాటు ఆరు నెల ల జైలు శిక్ష విధించడం జరుగు తుందని చెప్పారు. కావున ప్ర తి ఆహార వ్యాపార నిర్వాహకు డు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలన్నారు. లై సెన్స్, రిజిస్ట్రేషన్ కొరకు ఆధా ర్ కార్డ్ జిరాక్స్, గ్రామ పంచా యతీ/మునిసిపల్ లైసెన్స్ జి రాక్స్, పాస్పోర్ట్ సైజు ఫోటో, కరెంటు బిల్లు, జీఎస్టీ లైసెన్స్ తీసుకుని రావాలన్నారు. సం దేహాలు నివృత్తి కోసం 96769 74565 నంబర్ ను సంప్రదిం చాలని ఆయన ఈ సందర్భం గా పేర్కొన్నారు.

## తపాలాశాఖ ఐపీపీబీ ప్రమాద భీమా నగదు అందజేత



నిర్మల్, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి): నిర్మల్ పోస్ట్ ఆఫీస్ పరిసరాలలో ఐపీపీబీ ప్రమాద భీమా నగదు రూ. 15 లక్షల చెక్కును శభానా బేగం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తపాలా సూపరింటెండెంట్ శ్రీ బి.గంప స్వామీ గారు అందజేశారు. శభానా బేగం కి భర్త లేట్ మోహమ్మద్ వాహిద్ ఉద్దీన్ గతంలో తపాలాశాఖ ఐపీపీబీ నిర్మల్ బ్రాంచ్ లో రూ.755/- తో ప్రమాద భీమా పాలసీ తీసుకున్నారు. ప్రమాద వశాత్తు అయన రోడ్డు ప్రమాదంలో మరణించగా ఆ ప్రమాద భీమా పాలసీ కి సంబందించిన రూ. 15 లక్షల చెక్కును నామిని అయిన శభానా బేగంకి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ బి. గంప స్వామి మాట్లాడుతూ తపాలాశాఖ అందించే పీ ఎల్ ఐ మరియు ఆర్ పీ ఎల్ ఐ పాలసీలు సంపూర్ణ భద్రతతో పాటు ఐపీపీబీ ద్వారా అతి తక్కువ అమౌంట్ రూ. 550 నుండి రూ. 755 తో అందించే రూ. 10-15 లక్షల ప్రమాద భీమా పాలసీలు ప్రతీ ఒక్కరికీ అవసరం అని తెలియజేసారు. నిర్మల్ ఐపీపీబీ బ్రాంచ్ పరిధిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన తపాలా సిబ్బందికి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఐపీపీబీ నిర్మల్ బ్రాంచ్ సీనియర్ మేనేజర్ వెంకట స్వామీ, భైంసా సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ దిలీప్ కుమార్, నిర్మల్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ సందీప్, పోస్టుమాస్టర్ వెంకట్ రావ్ మరియు తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

## ఈశ్వరుడి లీలా అపారమైనది



మామడ డిసెంబర్ 19 ( ప్రజా జ్యోతి): మనిషి శరీరంలోని వేళ్లపై ఉన్న చర్మం మీద రేఖలు రూపుదిద్దుకోవడం, శిశువు తల్లిగర్భంలో సుమారు నాలుగు నెలల వయసు ఉన్నప్పుడే ప్రారంభమవుతుంది. ఆ సమయంలో ఈ రేఖలు మాంసంపై జాలంలా…అంటే వలయంలా ఏర్పడతాయి. ఈ రేఖల ఏర్పాటుకు సమాచారం డిఎన్ఎ ద్వారా లభిస్తుంది. కానీ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఈ రేఖలు ఎటువంటి పరిస్థితుల్లోనూ ఆ శిశువు తల్లి లేదా తండ్రి లేదా ప్రపంచంలోని ఏ ఇతర వ్యక్తితోనూ సరిపోవు. ఈ రేఖలను సృష్టించేవాడు కూడా అంతే ప్రత్యేకమైన పరమాత్మనే, ఎందుకంటే ఈ లోకంలో ఉన్నవారి, ఇంకా ఈ లోకంలో లేనివారి చేతి,నుదుటి రేఖలను కూడా ఆయన రూపకల్పన చేస్తాడు, వాటి ప్రతి ఒక్క డిజైన్ను గుర్తుంచుకుంటాడు. కాబట్టి ప్రతిసారి ఆయన తన వేళ్లపై కొత్త రకమైన రూపాన్ని ఏర్పాటు చేస్తూ తన అద్భుతాన్ని చూపిస్తాడు. ఆశ్చర్యకరంగా, వేళ్ల రేఖలు కాలిపోవడం, గాయపడడం లేదా ఏదైనా కారణంగా నాశనం కావడం జరిగినా, అవి మళ్లీ అదే నిర్మాణంతో తిరిగి వస్తాయి ు అందులో ఒక చుక్క కూడా భిన్నంగా ఉండదు. ఈ సమస్తాన్ని నిర్వహిస్తున్న ఒక అద్భుతమైన శక్తి ఉంది, అదే ఈ ప్రపంచాన్ని నడుపుతోంది.

# సోయాబీన్ కొనుగోలు ఫర్టిలైజర్ బుకింగ్ పై రైతులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు



ఆదిలాబాద్ బ్యూరో,డిసెంబర్ 19, (ప్రజా జ్యోతి): రైతుల కోసం సోయాబిన్ కొ నుగోళ్లు, ఫర్టి లైజర్ బుకింగ్ యాప్పై జిల్లా కలెక్టర్ రాజర్షి షా పలు సూచనలు చేశారు.ఆ దిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా శుక్రవారం కలెక్టరేట్ స మా వేశంలో రైతులు, సంబంధి త అధికారులతో కలిసి సోయా బి న్ పంట కొనుగోళ్లు, ఫర్టిలైజర్ బుకింగ్ యాప్, ఇతర వ్యవ సాయ సమస్యలపై సమగ్ర చ ర్చ నిర్వహించారు. ఈ సమావే శంలో రైతుల తరపున పలువు రు నాయకులు మార్కెట్ లో సోయాబిన్ పంట కొనుగోలు సమయంలో ఎదుర్కొంటున్న సమస్యలు, అధిక వర్షాల కార ణంగా పంట రంగు మారడం, మద్దతు ధర ప్రకారం రైతులను ఆదుకోవాలన్న అంశాలను వి వరించారు. ఈ సందర్భంగా క లెక్టర్ మాట్లాడుతూ, నాణ్యత కలిగిన సోయాబిన్ పంటను ప్ర భుత్వ నిబంధనల ప్రకారంమా త్రమే కొనుగోలు చేయడం జ రుగుతుందని తెలిపారు. నా ణ్యత లేని పంటల కొనుగోళ్ల వి షయంలో ప్రభుత్వం నుండి స్ప ష్టత వచ్చిన తర్వాత రైతుల పంటను కొనుగోలు చేస్తామని తెలిపారు. అలాగే, ఇప్పటి వర కు కొనుగోలు చేసిన పంటలు, రైతుల వద్ద ఇంకా ఉన్న పంట ల వివరాలను అధికారులు సేక రించాలని సూచించారు. రైతు ల కోసం యూరియా సరఫరా సమస్యను పరిష్కరించడానికి ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ను ఉపయోగంలోకి తీసుకురావడం జరుగుతుందని కలెక్టర్వి వరించారు.యాప్ ద్వారా రెవె న్యూ పట్టా, ఆర్ ఓఎఫ్ఆర్ (ఆర్ఓఎఫ్ ఆర్), నాన్-డిఫ్, టెనెంటర్ రైతులు ఇంటివద్ద నుండే ఫర్టిలైజర్ బుక్ చేసుకో వచ్చు. మొబైల్ నంబర్ ఓటిపి ద్వారా లాగిన్ చేసుకొని, నిర్ణిత వివరా లను నమోదు చేసి, బు కింగ్ అనంతరం 24 గంటల్లో సరుకు ను పొందాల్సిన వివ రాలను ఆయన స్పష్టం చేశారు. సమస్యలు, సందేహాల కోసం రైతు లు వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్ర దించవచ్చని ఆయన సూచిం చారు. ఈ సమావేశంలో అద నపు కలెక్టర్ శ్యామలాదేవి, శిక్షణ కలెక్టర్ సలోనిచాబ్రా, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్, జి ల్లా మార్కె టింగ్ అధి కారి గజానన్, జిల్లా సహకార అధి కారి మోహన్, మార్క్ ఫెడ్డిఎం ప్రవీణ్, వ్యవసాయ, ఉ ద్యానవన విస్తరణ అధికారు లు, రైతు సంఘాల ప్రతి నిధులు, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కంప్యూటర్లను సద్వినియోగం చేసుకోవాలి



ఉట్నూర్ సమగ్ర గిరిజనాభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్




ఉట్నూర్,డిసెంబర్ 19, (ప్రజా జ్యోతి) :పరిధిలోని ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల వి ద్యార్థినులకు అందించిన కం ప్యూటర్లను సద్వినియోగం చే సుకొని విద్యలో మరింత రా ణించాలని ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ అన్నారు. శుక్రవారం గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన పాఠశాల విద్యార్థినిలకు ఉచిత కంప్యూటర్ల పంపి ణీ కార్యక్రమానికి గ్లోబల్ ఫౌండే షన్ రాష్ట్ర సమన్వయకర్త ఎం డి. సాబీర్ హుస్సేన్, ఐ టి డి ఏ ఉపసంచాలకులు అంబాజీ యాదవ్ లతో కలిసి హాజరై వి ద్యార్థులకు ఉచిత కంప్యూటర్ల ను అందజేశారు. ఈ సందర్భం గా ప్రాజెక్టు అధికారి మాట్లాడు తూ గ్లోబల్ ఫౌండేషన్ సంస్థ అధినేత ఎండి. బాబర్ విద్యా ర్థులకు ఉచితంగా కంప్యూట ర్లు అందించడం అభినందనీ యమని తెలిపారు. విద్యార్థు లు ఈ కంప్యూటర్లను సద్విని యోగం చేసుకుని సబ్జెక్టులపై మరింత అవగాహన పెంచు కోవాలని, వార్షిక ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించా ల ని తెలిపారు. ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి విశేషంగా కృ షి చేస్తుందని, అన్ని ప్రభుత్వ పాఠశాలలో సకల సదుపాయా లు కల్పించి నాణ్యమైన విద్య అందించడంతో పాటు విద్యా ర్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తుందని తెలిపా రు. ఈ అవకాశాన్ని విద్యార్థు లు సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించా లని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో ఏ సి ఎం ఓ జగన్, ఏ టి డి ఓ సదానందం, ఉట్నూర్ మండల విద్యాధికారి ఆశన్న, పాఠశాల ప్రిన్సిపాల్ మాణిక్ రావు, గ్లోబల్ ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులు, సంబంధిత అధి కారులు తదితరులు పాల్గొన్నా రు.



# జర్నలిస్టులు, ఉద్యోగుల ఆరోగ్యానికి భరోసా

**వెల్‌నెస్ సెంటర్లలో ఇకపై సూపర్ స్పెషాలిటీ సేవలు**

**నిర్మల్, డిసెంబర్ 19 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు మరియు జర్నలిస్టులకు మరింత నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈజేహెచ్ఎస్ పరిధిలోని వెల్‌నెస్ సెంటర్లలో సేవల విస్తరణపై కీలక దిశానిర్దేశం చేశారు.




**సూపర్ స్పెషాలిటీ సేవలకు శ్రీకారం**

ప్రస్తుతం వెల్‌నెస్ సెంటర్లలో అందుతున్న సాధారణ వైద్య సేవలతో పాటు ఇకపై కార్డియాలజీ, నెఫ్రాలజీ, న్యూరాలజీ, పీడియాట్రిక్స్, డెర్మటాలజీ మరియు జనరల్ సర్జరీ వంటి స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ సేవలను దశలవారీగా అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి స్పష్టం చేశారు. ఇందుకోసం అవసరమైన నిపుణులైన వైద్యులను, సిబ్బందిని నియమించడంతో పాటు అత్యాధునిక పరీక్షా పరికరాలను తక్షణమే సమకూర్చాలని సూచించారు.

**నిర్వహణ బాధ్యతల్లో కీలక మార్పులు**

సేవల విస్తరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం ఇప్పటికే కీలక నిర్ణయాలు తీసుకుందని మంత్రి వెల్లడించారు. ఇందులో భాగంగా ఖైరతాబాద్ మరియు కూకట్‌పల్లి వెల్‌నెస్ సెంటర్ల నిర్వహణ బాధ్యతలను నిమ్స్ ఆసుపత్రికి, మిగిలిన పది సెంటర్ల బాధ్యతలను మెడికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కు అప్పగించినట్లు తెలిపారు. ఈ మార్పు ద్వారా రోగులకు మరింత వేగంగా మరియు నమ్మకమైన చికిత్స అందుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

**మందుల సరఫరాలో డిజిటల్ పారదర్శకత**

వెల్‌నెస్ సెంటర్లలో మందుల కొరత ఉందనే ఫిర్యాదులు రాకుండా చూడాలని, అన్ని రకాల మందులను సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులను మంత్రి హెచ్చరించారు. మందుల కొనుగోలు నుండి సరఫరా వరకు మొత్తం ప్రక్రియ డిజిటల్ విధానంలోనే జరగాలని, ఎక్కడా జాప్యం ఉండకూడదని ఆదేశించారు. అలాగే రోగులు ఇంటి వద్ద నుండే సులభంగా ఓపీ బుక్ చేసుకునేందుకు వీలుగా ప్రత్యేక మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

**మౌలిక వసతుల కల్పనపై ఆదేశం**

సెంటర్లకు వచ్చే రోగుల కోసం వెయిటింగ్ ఏరియా వంటి మౌలిక వసతులను మెరుగుపరచాలని, ఉద్యోగులు మరియు జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణ విషయంలో రాజీ పడకూడదని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తు, ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్‌కుమార్, నిమ్స్ డైరెక్టర్ బీరప్ప తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




# గ్రామపంచాయతీ ఎన్నికలు కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలకు ఒక గుణపాఠం

**మాజీ మంత్రి జోగు రామన్న**

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 19, (ప్రజా జ్యోతి):** గ్రామ పంచాయతీ ఎన్నికలు కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలకు పెద్ద గుణపాఠం అని మాజీ మంత్రి జోగు రామన్న అన్నా రు. ఆదిలాబాద్ రూరల్ మండ ల్ మాలే బోరిగం, కుంభఝరి అత్తిగుట్ట, సర్పంచ్ ఉప సర్పం చ్ లతో పాటు జైనథ్, బోరాజ్ మండలాల అభ్యర్థులు గురు వారం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కా ర్యాలయంలో మాజీ మంత్రి జోగు రామన్న ని కలిశారు. వా రందరికీ మాజీ మంత్రి జోగు రామన్న శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలి యజేసి అభినందించారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్ర భుత్వాలు చేస్తున్న మోసపూరి త కుట్రలను గ్రామాలలో గ్రామ పంచాయతీ ఎన్నికల ద్వారా కాంగ్రెస్, బిజెపి లకు గట్టి గుణ పాటాన్ని చెప్పడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్, బిజెపి ల ప్ర భుత్వాలు ఉన్నప్పటికి ని గ్రా మాల ప్రజలు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను బలపరచడం ద్వారా ప్రభుత్వాలపై విముఖ తను బయట పెట్టడం జరిగిం దన్నారు. రానున్న రోజుల్లో బి ఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఏర్ప డుతుందని పేర్కొన్నారు. బి ఆర్ఎస్ పార్టీ నూతన సర్పం చుల గ్రామాలలో ఎలాంటి స మస్యలు నెలకొన్న తమ దృష్టి కి తీసుకురావాలని, సత్వర ప రిష్కారం దిశగా కృషి చేస్తామ ని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో గంగ్రడత్ రమేష్, సేవ్వా జగ దీష్, దాసరి రమేష్, దయానం ద్ తదితరులు పాల్గొన్నారు.

# కప్పర్ల గ్రామపంచాయతీ స ర్పంచును సన్మానించిన బో రంచు శ్రీకాంత్ రెడ్డి

**తాంసి, డిసెంబర్ 19, (ప్రజా జ్యోతి):** తాంసి మండలం కప్పర్ల గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన గంగ్రడత్ అరుణ్, ఉప సర్పంచ్ బారె నర్సిములు లు శు క్రవా రం తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరం చు శ్రీకాంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సం దర్భంగా నూతనంగా ఎన్నికైన వారిని శ్రీకాంత్ రెడ్డి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కప్పర్ల మాజీ సర్పంచ్ కొడాల నారాయణ, మాజీ ఎంపిటిసి కొడాల సంతోష్, షిండే శేఖర్, మావల ఉప సర్పంచ్ కొత్తపల్లి స్వప్న అడెల్లు తదితరులు ఉన్నారు




# చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరం






**వెనుకబడ్డ అనే పేరును రూపు మాపాలి**

**ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయ ల్ శంకర్**

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 19, (ప్రజా జ్యోతి):** ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదు వు ఎంత ముఖ్యమో క్రీడలు సై తం అంతే ముఖ్యమని ఎమ్మె ల్యే పాయలు శంకర్ పేర్కొన్నా రు. ఇప్పటి వరకు వెనుకబడి న ఆదిలాబాద్ జిల్లా అనే పేరు ను రూపుమాపాలని, ఆ దిశగా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఆదిలా బాద్ లోని బంగారిగూడ లోని మైనార్టీ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన ఉమ్మడి జిల్లాస్థా యి క్రీడా పోటీలకు ముఖ్య అ తిథిగా హాజరయ్యారు. ముం దుగా క్రీడా జ్యోతి నీ వెలిగించి పోటీలను ప్రారంభించారు. అ నంతరం వివిధ జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారుల గౌరవ వం దనాన్ని స్వీకరించారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ క్రీడల వల్ల గుర్తింపు తో పాటు మానసిక ఉల్లాసం లభి స్తుందన్నారు. గతంలో అన్ని రంగాల్లో వెనుకబడిన జిల్లా అని పేరు ఉన్న ఆదిలాబాద్ లో ఇప్పుడిప్పుడే అభివృద్ధి వైపు పయనిస్తోందన్నారు. క్రీడా రంగంలో సైతం క్రీడాకారు లు తమ ప్రతిభను కనబరిచి జిల్లా పేరును నలుమూలల చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నా యకులు లాలా మున్నా, శ్రీని వాస్, ఎం. శ్రీనివాస్ దొడ్డన్న, జోగు రవి.జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జాబడే రాష్ట్రపాల్ తదితరులు పాల్గొన్నారు.



